

## రైతులు ఈ కేవైసి చేయించుకోవాలి

ఏడీఎ ఎస్. విజయ చంద్ర

2



ప్రజాజ్యోతి
ఖమ్మం
శుక్రవారం 16-2-2024 పేజీలు : 6

## డీసీసీబీ చైర్మన్ పదవీ

# తుపాకులకు దక్కేనా

**ముదిగొండ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి)**

సహకార బ్యాంక్ (డీసీసీబి) జిల్లా చైర్మన్ పదవిని బీసీ మరియు రజక సామాజిక వర్గానికి చెందిన తుపాకుల ఎల్లగొండ స్వామి (ఏడుకొండలు)కే ఇవ్వాలని, క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన కలిగిన నాయకుడు అని జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీలకు కాంగ్రెస్ పాలకవర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలని ముదిగొండ మండల ప్రజలు నాయకులు కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు మన తుపాకుల అని ఇటువంటి వారికే ఎక్కువ ప్రధాన్యత ఇవ్వాలని డీసీసీబి చైర్మన్ కి పూర్తి అర్హత కలిగిన వ్యక్తి తుపాకుల యలగొండ స్వామిని మండల ప్రజలు కొరతవున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికీ డీసీసీబి చైర్మన్ పదవి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది. ప్రస్తుతం యలగొండ స్వామి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఉన్నత విద్యావంతుడు, చురుకైన వ్యక్తి, ప్రజా సేవకుడు అయిన యలగొండ స్వామి కు డీసీసీబి చైర్మన్ ఇవ్వాలని, జిల్లాలోని మండల ప్రజలు కోరుకుంటున్నారు. విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజలతో మమేకం అవుతూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న యలగొండ స్వామి డీసీసీబి చైర్మన్ గా ఎన్నికైతే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం జిల్లాలో ఎక్కువగా వ్యక్తం అవుతున్నది. యలగొండ స్వామి లాంటి నాయకుడికి అవకాశం ఇవ్వాలని అధికార కాంగ్రెస్ పార్టీలో చాలామంది సామాన్య కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు. డీసీసీబి చైర్మన్ పదవి యలగొండ స్వామి లాంటి నాయకుడికి అవకాశం ఇవ్వాలని అధికార కాంగ్రెస్ పార్టీలో చాలామంది సామాన్య కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడుతున్నారు. డీసీసీబి చైర్మన్ పదవి యలగొండ స్వామి కే ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## అంగనవాడి నిర్లక్ష్యమే కొంప ముంచింది

### బల్లి పడ్డ ఆహారం తిని ఇద్దరు చిన్నారులకు అస్వస్థత

**కల్లూరు ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

బాలల ఆరోగ్య సంరక్షణ కోసం,పౌష్టికాహారం అందించి,పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన కొంతమంది అంగన్వాడీల నిర్లక్ష్యం పిల్లల పాలిట శాపంగా మారుతుందని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడవలసిన అంగన్వాడీలు, ఆయాలు విధులలో నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని అడిగేనాధుడే లేకపోవడంతో పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని అంటున్నారు.నిరంతరం సూపర్ వైజర్,సిడిపిఓ పర్యవేక్షణ జరిపి ఎప్పటికప్పుడు పిల్లల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకొనేందుకు చర్యలు చేపట్టవలసి ఉండగా అటువంటి పరిస్థితి మండలంలో కనిపించడం లేదనే చర్చ జోరుగా సాగుతుంది.నిర్లక్ష్యం నిజమే అన్నట్లుగా మండలంలోని గురువారం కృష్ణయ్య బంజర గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బల్లిపడ్డ ఆహారం తిని ఇద్దరు చిన్నారులతోపాటు మరో ఇద్దరు అస్వస్థతకు గురై ఆందోళనతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు.అంగన్వాడి కేంద్రంలో అన్నం తిన్న భూక్య గౌతమ్(06), పసుపులేటి పావని(05),వీరితో పాటు ఆయా అంక్లి ,భూక్య చిన్నికృష్ణ ఆహారం తినటంతో ఏమైనా జరుగుతుందేమోనని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందారు.అన్నంలో బల్లి పడిన విషయాన్ని గమనించని సిబ్బంది పిల్లలకు ఆహారం అందించి,ఆ తరువాత వారు తినే క్రమంలో అన్నంలో బల్లి పడిన విషయాన్ని గమనించారు.



అప్పటికే చిన్నారులు కడుపు నొప్పితో బాధపడుతూ ఉండటంతో ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ డి అఖిల చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని,ప్రమాదం ఏమి లేదని తెలిపారు.పిల్లలు సురక్షితంగా ఉన్నారు కాబట్టి ఏమీ జరగకపోవడంతో సంతోషమే, కానీ ఏదైనా జరిగి ఉంటే పరిస్థితి ఏంటి? జరిగిన తప్పిదాన్ని తిరిగి తీసుకురాగలరా? తప్పును సరి చేయగలరా? ఏది ఏమైనా అంగనవాడిలా నిర్లక్ష్యమే కొంపముంచేది.అభం,శుభం తెలియని పిల్లల జీవితాలతో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్న అంగనవాడి సిబ్బంది పై ఉన్నతాధికారులు దృష్టి సారించి,పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత ఉన్నత అధికారులపైనే ఉన్నదని అంటున్నారు. ఎటువంటి చర్యలు తీసుకుంటారో ఎదురుచూడాల్సిందే...

## ఐటీ అప్లికేషన్ లపై అవగాహన కలిగి ఉండాలి : సందీప్ కుమార్

**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి).**



ఐ.టి.అప్లికేషన్ లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని భారత ఎన్నికల సంఘం అండర్ సెక్రెటరీ సందీప్ కుమార్ అన్నారు. గురువారం భారత ఎన్నికల సంఘం దక్షిణ, ఈశాన్య రాష్ట్రాల అర్.ఓ.లు, ఏ అర్. ఓ.లతో రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వి.సి.నిర్వహించి ఎన్నికల్లో వినియోగించ నున్న ఐ.టి.అప్లికేషన్ లపై శిక్షణ నిర్వహించారు. ఎన్నికల్లో ఉపయోగించ నున్న సి.విజిల్, ఎంకోర్ అప్లికేషన్ ల పై మాస్టర్ ట్రైనర్ సంతోష్ శిక్షణా కార్యక్రమం నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ.వి.సి.లో జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం ఆర్.డి.ఓ, గణేష్, ఎస్.డి.సి.రాజేశ్వరి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ స్వామి,రామకృష్ణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఈ కేవైసి చేయించుకోవాలి: ఏడీఏ ఎస్. విజయ చంద్ర

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :** రైతులందరూ తప్పని సరిగా ఈ కేవైసి చేయించుకోవాలని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు, తెట్టెలపాడు క్లస్టర్ పరిధిలోని గోపాయిగూడెం, దమ్మాయిగూడెం, మేడిధపల్లి గ్రామాల్లో పిఎం కిసాన్ కార్యాచరణలో భాగంగా ఈ కేవైసి ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్. విజయచంద్ర మాట్లాడుతూ రాబోయే నాలుగు రోజుల్లో ఈ కేవైసి చేయించుకోవాలని రైతులందరికీ ఏఈఓలు ఈ కేవైసి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా పిఎం కిసాన్ డబ్బులు కావాల్సిన రైతులు ఎన్పిసిఐఎల్ మ్యాపింగ్ బ్యాంకుల్లో, పోస్ట్ ఆఫీస్ లో ఈ కేవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాం రెడ్డి, ఏఈఓలు నవనీత, ఆసియా, రైతులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన రజకుల ఉమ్మడి భూమి ఆందోళనలో రజకులు

## రజకులకు న్యాయం జరిపించాలని తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేత

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలం రజక కులస్తుల ఉమ్మడి ఆస్తి అయినటువంటి భూమిని దొంగ సంతకాలతో మాకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తిరుమలా యపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిపై గురువారం ఎమ్మార్వో పిల్లి రాంప్రసాద్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ విషయమై మండల రజక సంఘం నాయకులు మాట్లాడుతూ చింతలపాలెం రెవెన్యూ 244, 245 సర్వే నెంబరులో ఉన్న 28 ఎకరాల 39 గుంటల భూమిని 1970 వ సంవత్సరంలో రజక కులస్తులు అందరు కలిసి చింతపల్లి సీతారామారావు దగ్గర కొనుగోలు చేయడం జరిగినది , దాంట్లో భాగంగా 2007వ సంవత్సరంలో కుల అవసరాల నిమిత్తం 25 ఎకరాల 39 గుంటల భూమిని తమ్మారపు రేణుక భర్త వెంకటేశ్వర్లు కి విక్రయించడం జరిగినది. ఇంకా మిగిలిన మూడు ఎకరాల భూమిని ఈ యొక్క భూమి అమ్మకం లో మధ్యవర్తిగా వ్యవహరించిన కొలిచలం వెంకటేశ్వర్లు తండ్రి మార్కొండయ్య మాకుగాని మా పెద్దలకి గాని ఎవరికీ



తెలియకుండా దొంగ సంతకాలతో వారి భార్య పేరు మీద ఎక్కించుకొని వారి భార్య చనిపోతే రైతు బీమా కింద 5. లక్షల రూపాయలు తీసుకొని, మరలా అతని పేరు మీద ఎక్కించుకొని సంవత్సరానికి రైతుబంధు కింద 36000 అధికారులను తప్పుదోవ పట్టించి రైతుబంధు తీసుకుంటు న్నారు ఇట్టి భూమి సాగులో మాత్రం మేమే ఉన్నాము అతనికి భూమి ఎక్కడుందో కూడా తెలియదు అయినా పాసుబుక్ ఇచ్చారు ఇట్టి విషయాన్ని విచారణ జరిపించి మాకు న్యాయం జరిపించాలని వినతి పత్రం అందజేశామని తెలియజేశారు, మా భూమి మాకు ఇప్పించాలని కోరుతూ మాకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు గొలుసు ఉపేందర్, వార్డు సభ్యులు మాచర్ల నాగరాజు, రజక సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, రావుల సైదులు, గోకినపల్లి కృష్ణ, గోకినపల్లి నాగేశ్వరావు, పగిళ్ల పెంటయ్య,పాల్గొన్నారు.

# నూతన యస్ఐకి అభినందనలు తెలిపిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా



**కల్లూరు ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** బదిలీలో భాగంగా కల్లూరు మండలానికి యస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన యస్ ఐ ఎస్ కే షాకీర్ కు మండల వర్కింగ్ జర్నలిస్ట్ ల కమిటీ ప్రింట్%ద% ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యస్ ఐ యస్ కే షాకీర్ మీడియా సభ్యులతో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు పోలీసు వ్యవస్థకు చేదోడు వాదోడుగా ఉండాల్సింది మీడియా మిత్రులేనని అవినీతి, అక్రమాలను పోలీసుల దృష్టికి తీసుకొచ్చి సమాజంలో శాంతి, భద్రతలను నెలకొల్పేందుకు మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. అదేవిధంగా మండలంలో అక్రమాలకు,అసాంఘిక కార్యక్రమాలు పేకాట, కోడిపందాలు, జోదం, మత్తుమందు ,గంజాయి, ఆకతాయి చేష్టలు చేసే ఆగతాయిల వివరాలు,నిషా రాత్రిలో జరిగే మాఫియా తీరును ప్రజలు సహకారంతో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవినీతిని బయట పెట్టాలంటే ప్రజల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు ధర్నాశి బాలరాజు,ప్రధాన కార్యదర్శి కోట పుల్లయ్య, గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి వేము మోహన్ బాబు,ప్రచార కార్యదర్శి జానపాటి రోజ్ వేణు,ఆదూరి ప్రభాకర్, కమిటీ సభ్యులు చెవుల నరేష్, జరుపుల సురేష్, ఖమ్మంపాటి అప్పారావు,నల్లగట్ల గురవయ్య, సంఘం రామకృష్ణ,కావేటి రాధాకృష్ణమూర్తి,కొత్తపల్లి నాగబాబు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# పలువురు నూతన జిల్లా అధికారులు

**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**



నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన పలువు రు అధికారులు వారిలో జిల్లా రవాణా శాఖ అధికారినిఅఫ్రిన్ సిద్దిఖి, వైరా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్ రవిబాబు ఉన్నారు.

## సీఐ జనార్దన్, ఎస్ఐఏ కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**కూసుమంచి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** కూసుమంచి సర్కిల్ పరిధిలోగల కోసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సిఐ జనార్దన్ ను, నూతన ఎస్.ఐ పదవి బాధ్యతలు చేపట్టిన ఏ కిరణ్ కుమార్ ను, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు గురువారం నాడు పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా వారిని కలిసి పరిచయం చేసుకున్నారు. అనంతరం మండల పరిస్థితుల గురించి, సర్కిల్ పరిస్థితి ల గురించి కాసేపు అన్ని వివరాలు మాట్లాడినారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా నాయకులు పోలీసు వారికి సహకరించాలని అధికారులు సూచించారు, పోలీస్ శాఖ వారికి సంపూర్ణమైన మద్దతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామా శ్రీనివాస్, ఇందుర్తి వెంకటరెడ్డి , బజ్జూరు వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, అర్వపల్లి జనార్దన్ రావు, గుగ్గిళ్ళ మోహన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

**కల్లూరు ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కప్పల బంధం ఊరి బయట గల ఎక్కిరాల వీరబాబు వరి పొలంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను సమాచారం మేరకు అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 1500 రూపాయలు నగదు 104 పేక ముక్కలను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ షాకీర్ తెలియజేశారు. పేకాట దాడిలో ఎస్సై షాకీర్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కానిస్టేబుల్స్ నాగ రవి విజయకాంత్ లు పాల్గొన్నారు.

# పిజిటి నియామక పత్రం అందుకున్న రాజారం యువకుడు



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గురుకుల నియామకాల ఫలితాలలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన మందుల అన్వేష్ ఉత్తమ ర్యాంకు సాధించి పిజిటి తెలుగు పండిట్ పోస్ట్ కు ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన నియామక పత్రాన్ని అన్వేష్ అందుకున్నాడు. అన్వేష్ ప్రభుత్వ కొలువు రావడం పట్ల అతని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రైలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి**



**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :** కారేపల్లి రైల్వే స్టేషన్లోని పలు రైళ్ల పునరుద్ధరించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డిని గురువారం గ్రామస్తులు కలిశారు. మండల కేంద్రమైన కారేపల్లికి వచ్చిన తరుణంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో గ్రామస్తులు శ్రీధర్ రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి గ్రామస్తులు తెలిపిన రైల్వే సమస్యలను తీసుకొని వెళ్తానని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, తమ విన్నపాలను అందించాలని వాటన్నిటిని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళతానని పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో పలు అంశాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తురక నారాయణ, తురక రాంబాబు, తురక కోటేశ్వరరావు, పి పుల్లయ్య, పేరిన వెంకటేశ్వర్లు, నవీన్, టి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు మేకల శరత్**

**బోనకల్, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**



ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని కావున శుక్రవారం మండల వ్యాప్తంగా గల కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు మేకల శరత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా శరత్ మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు,వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు.భారత్ న్యాయ సంహిత, హిట్ రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని సంవరించలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు,ఇల్లు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పెరుగు తున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ,కార్మికులు సంక్షేమ బోర్డును వెంటనే ఇవ్వాలని,విద్యా వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు.

# ఖాతాదారులకు అర్హతలు ఉంటే వెంటనే రుణం మంజూరు

**బ్యాంక్ సీనియర్ మేనేజర్ అపురూప**




**తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖాతాదారుల సంక్షేమం కోసం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమాన్ని కార్యక్రమాలకు రూపకల్పన చేశారని యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ బి. అపురూప వెల్లడించారు. గురువారం సాయంత్రం బ్యాంక్ ఆవరణలో ఖాతాదారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓ వ్యక్తికి రుణం మంజూరు చేయడానికి అన్ని అర్హతలు ఉంటే గంటల వ్యవధిలోనే మంజూరు చేస్తామన్నారు. ఖాతాదారుడు సెల్ఫోన్ యాప్ ద్వారానే చేసుకోవచ్చని తెలిపారు. ప్రధానంగా గృహాలకు, కార్లకు కస్టమర్ కోరుకున్న రుణానికి అవసరమైన అర్హతలు ఉంటే ఇంటి వద్ద నుండే దరఖాస్తు చేసుకోవచ్చని గుర్తు చేశారు . అలాగే బ్యాంకులో ఖాతాదారుడు అకాలంగా మరణించిన క్రెడిట్ కార్డు, రూపే కార్డులు తీసుకొని ఉండి వాడుకున్నట్లయితే వారు అకాల మరణం పొందితే ఇన్సూరెన్స్ కూడా వర్తిస్తుందని గుర్తు చేశారు. సబ్ మేనేజర్ పి. వెంకటబాబు మాట్లాడుతూ నిత్యం ఖాతాదారుల సంక్షేమం కోసం సిబ్బంది పనిచేస్తున్నామని, ఎవరైనా సలహాలు ఉంటే సేకరిస్తామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గృహం రుణం తీసుకొని సక్రమంగా చెల్లిస్తున్న మారెళ్ళ మణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ గజేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ జి మోహన్, క్యాషియర్ రామకృష్ణ, సురేష్, పి శ్రీనివాస్, సుధా నాయుడు, బ్యాంకు మిత్రలు పాల్గొన్నారు.

# శాఖాపర లక్ష్యాల సాధన కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** శాఖాపర లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎంపిడివో లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నూతనంగా బదిలీపై జిల్లాకు వచ్చిన ఎంపిడివో లు కలెక్టర్ కు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలతో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. బదిలీలు, పోస్టింగ్ లు ప్రతి ఉద్యోగికి కొత్త జన్మ లాంటిదని, కొత్త స్టేషన్ కి వెళ్లినప్పుడల్లా, ప్రజాప్రతినిధులు, ప్రజలు క్రొత్త వారు ఉంటారని, ఇప్పుడు ఎలా పనిచేస్తున్నారు, ప్రజలకు ఎంత అందుబాటులో వుంటున్నారు, ఎంత బాధ్యాయుతంగా, ఎంత నిజాయితీతో వున్నారు అన్నది ముఖ్యమని అన్నారు. క్రొత్త ప్రభుత్వం, ప్రజలు క్రొత్త అంచనాలతో ఉంటారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున, ఎంపిడివో లపై ఎంతో బాధ్యత ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ఉందని, గ్రామాల్లో ప్రత్యేక అధికారులను మార్గనిర్దేశం చేస్తూ, ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. ఎంపిడివో లు చేసే పనులతో గ్రామాల్లో మార్పు వస్తుందన్నారు. ఎన్నికల సమయమని, నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. లేబర్ టర్నోవర్ పెంచాలన్నారు. వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి, అందరూ ఉపాధి హామీ పనులపై ఆధారపడతారని, ప్రతిఒక్కరికి పని కల్పించాలని అన్నారు. అవసరమైతే జాబ్ కార్డులు ప్రింట్ చేయించాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 5 వేల ఉపాధి హామీ కూలీలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. షెల్ఫ్ వర్క్ లు సరాసరి 200 కి తగ్గకుండా చూడాలన్నారు. మంజూరు పనులు వారంలోగా పూర్తికి చర్యలు తీసుకోవాలని, క్రొత్త పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రత్యేక అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నర్సరీల్లో త్వరగా మొలకెత్తే మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రాజెక్ట్ రాస్తా లో భాగంగా గ్రామాల్లోని దొంకల ఆక్రమణలు తొలగించి, రహదారి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ లో భాగంగా దరఖాస్తుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో విధుల నిర్వహణ చేయాలని కలెక్టర్ తెలిపారు.సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో వేజ్ సీకర్స్ సరాసరి 23 ఉన్నట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి 50 మందికి తగ్గకుండా కూలీల గుర్తింపు చేయాలన్నారు. జిల్లాలో 1058 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి గాను ఇంకనూ 390 లకు క్యాప్చరింగ్ చేయాల్సి ఉందని, వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ క్రింద చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఆర్. డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిప్యూటీ సిఇఓ బి. నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం 52 వ డివిజన్‌లో ఘనంగా సఖి జాతీయ మహిళా మండలి సమావేశం



**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ఖమ్మం జిల్లాలోని 52 వ డివిజన్ లో నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ లో ఏముల సీతక్క అధ్యక్షతన సఖి జాతీయ మహిళా మండలి సమావేశం జరిగినది. ఈ సమావేశానికి 100మంది మహిళలు హాజరు కావడం జరిగినది . ముఖ్య అతిథిగా హాజరైన ఛైర్మన్ అండ్ ఫౌండర్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ సఖి జాతీయ మహిళా మండలి నిరుపేద కుటుంబాలను ఆదుకుంటుందని, విద్యా, వైద్య, ఆరోగ్య, ఉపాధి కల్పన దిశగా సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, అనాధ శరణాలయములలో, వృద్ధ ఆశ్రమాలలో నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్నదని నరాల సత్యనారాయణ తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ మంచి కంటి నాగమణి , నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి , నేషనల్ ట్రెజర ర్ రాయల సంధ్య , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోయ శ్రీలత , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాయల కృష్ణవేణి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణపు సునీత , నేషనల్ కోకన్వీనర్ గిరిజా, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సితక్క , నేషనల్ కో కన్వీనర్ కొలి పాక నాగమణి, నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ అడపా శ్రావణి , జిల్లా ప్రెసిడెంట్ ప్రీతి , జిల్లా కోఆర్డినేటర్ దిరిశాల ఉమా, నేషనల్ కమిటి మెంబర్ కోటి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దీప్తి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు నాగమని, దొబ్బల విజయ, నేషనల్ ప్రోగ్రామింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకబండి విజయలక్ష్మి , నేషనల్ మీడియా కన్వీనర్ పావని 52వ డివిజన్ మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# మన సాంప్రదాయాలు, ఆచారాలను మరవవద్దు

## కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు



**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి**

అనాదిగా వస్తున్న మన ఆచారాలను, సాంప్రదాయాలను మరవద్దని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో గురువారం లంబాడీల సంస్కృతిక పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని, ఆయన జయంతిని పండుగల జరుపుకొంటారని అన్నారు. బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి దాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేసి, సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు, లంబాడీలకు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో నిలువెత్తు నిదర్శనం సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. నేడు కొందరు మన సాంప్రదాయాలు, ఆచారాల ను అనుసరించడం లేదు. నేటి సమాజంలో యువతకు జాతి సాంప్రదాయాలు తెలియజేసె బాధ్యత పెద్దవారైనా మనందరిపై ఉందని, గతంలో మన పెద్దలు సృష్టించిన ఆచార సాంప్రదాయాల వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేది, నేటి సాంప్రదాయ ఆచారాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం, గతంలో ఉన్న ఆచార సాంప్రదాయాలలో ప్రతి దానిలో సైన్స్ ఉంటుంది మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడతాయి, నేటి సాంప్రదాయాల్లో వలన అనారోగ్యక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముందు తరాల వారికి మనమందరము మన ఆచార సంప్రదాయాలను తెలిసే విధంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. జడ్పిటిసి జగన్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులకు చైతన్య%శీ% కలిగించి, వారికి దశ, దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని తెలిపారు. 1789 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సేవాఘఢ్ రాంజీనాయక్ తండాలో సేవలాల్ మహారాజ్ జన్మించారని, జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమయ్యారన్నారు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే వారని, క్రమంలో బ్రిటిష్ ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యిందని తెలియజేశారు. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ అంతరించారని అన్నారు. సాతీ భవానీ(సప్త మాతృకల)పై పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు అని ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడచుకుందని సూచించారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చిన మహానుభావుడు సేవాలాల్ అని కొనియాడారు. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు పది కోట్లకు పైగా బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని, సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. అదేవిధంగా ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి అని, అహింస మహా పాపమని, మద్యం, ధూమపానం శాపమని హితవు పలికాడు తన గొప్పతనాన్ని తెలియజేశారు. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకుండి ఉన్న లంబాడీ లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, వాంకుడోత్ గోపాల్ నాయక్, బానోతు హీరోలాల్ నాయక్ ,కేలోతు రాములు నాయక్, అజ్మీర బిచ్చ నాయక్ ,గుగులోత్ భీముడు నాయక్, లైవ్ నాయకులు బానోతు బాలు నాయక్, గుగులోతు వీరు నాయక్, మూడు మోహన్ చౌహాన్, గుగులోతు రమేష్ నాయక్, ఆంగోతు రవి, ఇస్లావత్ రత్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ మధు బాబును మర్యాదపూర్వకంగా కలసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



బోనకల్, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి:మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన కడగండ్ల మధుబాబును గురువారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు మాట్లాడుతూ మండలంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చేదారులకు సమన్యాయం అందిస్తానని తెలిపారు సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల మీడియా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, సహాయ కార్యదర్శి మందా సత్యానందం,కోశాధికారి షేక్ బాజీ షరీఫ్,సభ్యులు,షేక్ పెంటూసాహెబ్,మరసకట్ల సంజీవరావు,షేక్ మదర్ సాహెబ్,మాగీ ముఖేష్,నాగటి రాజశేఖర్,దారెల్లి రాకేష్ తదితరులు ఉన్నారు.

# సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని ఎస్.ఆర్ అండ్ బిజి.ఎన్.ఆర్ కళాశాలలో ఎస్సీ , ఎస్టీ , బిసి , మైనార్టీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . తోలుతూ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ముఖ్యఅతిథిగా కళాశాల హెచ్.ఓ.డి జె.రమేష్ పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్ గిరిజన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ బద్రు



నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజు జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి గిరిజన సమాజానికి వారి జీవిత చరిత్రను తెలియజేయడమే వారికి అర్పించే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రొఫెసర్ సాంబశివరావు, పిఆర్‌దేవి, నరేంద్ర, బట్టు రాజేంద్ర, ఉపేంద్ర భాయి, పుల్లూరి నాగయ్య, జంగిపల్లి రవి, రవీంద్ర నాయక్, మహేంద్ర నాయక్, సురభి నాయక్ , రమేష్ నాయక్ , వీరన్న నాయక్, శ్రీనివాస్ నాయక్, మనీ, నాగలక్ష్మి , రమ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదారంలో అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం

## 80 వేల రూపాయలు నష్టం




**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన అప్పారావు వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో 80 వేల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాదారం గ్రామంలో నివసిస్తున్న పద్మాల అప్పారావు తన ఇంటి ఆవరణలో ఆరు ఎకరాలకు చెందిన వరిగడ్డి వాము బుధవారం రాత్రి 10 గంటల సమయంలో అగ్ని ప్రమాదానికి గురి అయింది దీంతో ఒకేసారి మంటలు రావడంతో ఇంట్లోనే ఉన్న యజమాని అప్పారావు గమనించి బయటకు వచ్చారు మంట ఒకేసారి వెలువడటంతో విద్యుత్ వైరు కాలిపోయింది. ఇరుగుపొరుగు వ్యక్తులు అప్రమత్తమై మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన వీలు కాలేదు సకాలంలో గ్రామస్తులు స్పందించడంతో ప్రక్కనే దీంతో గ్రామంలో గల పలు వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరిగిన మంటలు ఆగలేదు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది రాత్రి సమయంలో సంఘటన స్థలానికి చేరుకొని గురువారం ఉదయం వరకు మంటలను ఆర్పి వేశారు. రైతు అప్పారావు మాట్లాడుతూ తాను సాగు చేసిన ఆరు ఎకరాల పొలంలో వరిగడ్డి వామి వేశామన్నారు. పెట్రోల్ పోసి తగలబెట్టారని అనుమానిస్తున్నట్టు తెలిపారు ఒకేసారి వరిగడ్డి వామి పై నుండి మంటలు వచ్చాయన్నారు.

# చింతకాని ఎస్సైగా ఎస్.కె నాగుల్ మీరా బాధ్యతలు స్వీకరణ

చింతకాని,ఫిబ్రవరి 14ప్రజాజ్యోతి



బుధవారం చింతకాని ఇన్స్పెక్టర్ గా ఎస్.కె నాగుల్ మీరా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా అభినందనల వెల్లువ చింతకాని ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్.కె నాగుల్ మీరా మండలంలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన మండల గ్రామస్థాయి నాయకులు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా రోడ్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌ను

# పరిశీలించిన కమిషనర్ ఆదర్శ్ సురభి

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :**



కమిషనర్ వైరా రోడ్డు మరియు జడ్పీ సెంటర్ ఇల్లందరోడ్లో పర్యటించి అక్కడ ఉన్నటువంటి షాపింగ్ మాల్స్ కీ ట్రేడ్ లైసెన్స్ ఉందా లేదా అని సంబంధిత పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా కొత్తగా నిర్మాణమైనటువంటి ఫుట్ పాత్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఫుట్ పాత్ ని ఆక్రమించిన కట్టడాలని తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారుల ను ఆదేశించారు అంతే ఫుట్పాత్ పైన ఎటువంటి బోర్డులు మరియు బైకులు నిలపరాదని ఫుట్ పాత్ అందరూ నడిచే విధంగా ఉంచాలని, చిన్న పిల్లలు మరియు పెద్దవారు అందరూ సులభంగా ఎక్కి దిగేలా సులభంగా నడిచే విధంగా నిర్మించాలని, ఫుట్పాత్ పైకి ఎటువంటి వాహనాలు తిరగకుండా బొలడ్స్ నిర్మించాలని, మొక్కలు బతికే విధంగా పాదులని నిర్మించాలని, సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ కి సూచించారు.

## రూపేష్‌ను పరామర్శించిన జీవన్ లాల్



**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**
తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల ఇన్కమ్ టాక్స్ కమీషనర్ లావుడియ జీవన్ లాల్ గురువారం పలువురు క్షతగాత్రులను పరామర్శిం చారు. అందులో భాగంగా సింగరేణి మండల బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న కుమారుడు రూపేష్ నాయక్ ఇటీవల క్రికెట్ ఆడుతూ ఉండగా ప్రమాదం జరిగింది. ముక్కు కు తీవ్రగాయం కావడంతో ఆపరేషన్ చేశారు. కొణిజర్ల మండలం పల్లిపాడుకు చెందిన యువకుడుకి గాయం కావడంతో తో సమాచారం తెలుసుకున్న కమీషనర్ జీవన్ లాల్ ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రూపేష్ ను పరామర్శించి వైద్యుడు బి. చందు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు.

## రేణుక చౌదరిని కలిసిన సింగరేణి మండల నాయకులు

**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**



తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలుగా ప్రకటించబడి, గురువారం (ఎంపీ) రాజ్యసభ అభ్యర్థి గా నామినేషన్ వేసిన కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు రేణుక చౌదరిని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి, శాలువాతో సత్కరించి ,పుష్పగుచ్ఛం అందించి ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుక చౌదరి మడమతిప్పని ధీరురాలు అని, ఆమె నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల తో పాటు పార్టీ కారేపల్లి మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు, పొక్కిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో పోతురాజు ప్రతిష్ట

**కారేపల్లి, ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి**



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో ఈనెల 29వ తేదీన పోతురాజు విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గురువారం ఆలయంలో గ్రామంలోని పెద్దలు, భక్తులు, ప్రజలు సమావేశమై ఈ కార్యక్రమం గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయంలో పోతురాజు విగ్రహ ప్రతిష్టకు గ్రామస్తులందరూ ఆమోదయోగ్యం తెలపడంతో ఈనెల 28వ తేదీన అంగరంగ వైభవంగా విగ్రహ ఊరేగింపు చేసి 29వ తేదీ ఉదయం ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయని, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# శాసనసభలో తొలి అవకాశమే సింగరేణి సమస్యపై గర్జన

### సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టారాగమయి



**సత్తుపల్లి, ఫిబ్రవరి 15: (ప్రజాజ్యోతి)**
ఎమ్మెల్యేగా ఎన్నికై నెల వ్యవధి అయినప్పటికీ సింగరేణి ప్రభావం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పూర్తిస్థాయిలో తెలుసుకొని గురువారం శాసనసభలో తనకు ఇచ్చిన తొలి అవకాశం లోనే సత్తుపల్లిలో సింగరేణి ప్రభావం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలు, ముఖ్యంగా సైలో బంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) వల్ల వెలువడే బొగ్గు దుమారంతో స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మట్టా రాగమయి సభలో ప్రస్తావించారు.

**సభలోఎమ్మెల్యే ప్రస్తావనకు సింగరేణి అధికారుల స్పందన...**
సింగరేణి ప్రభావం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అనారోగ్యాల గురించి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టారాగమయి శాసనసభలో ప్రస్తావించిన కొన్ని గంటల వ్యవధిలోనే సింగరేణి అధికారుల్లో చలనం వచ్చింది. సింగరేణి కొత్తగూడెం జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు అంబేద్కర్ నగర్ కాలనీకి అతి సమీపాన ఉన్న సైలు బంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) వద్దకు చేరుకొని కాలుష్య తీవ్రతను పరిశీలించి తక్షణమే కాలుష్యాన్ని నివారించాలని లేకుంటే చర్యలు తప్పవని సైలో బంకర్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులను మరియు ఇన్చార్జిలను హెచ్చరించారు. ఈ వార్త తెలుసుకున్న గ్రామస్తులు ఎమ్మెల్యే రాగమయికి సింగరేణి జనరల్ మేనేజర్ షాలేం రాజు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, కొనవనేని ధనంజయ్,చెట్టిమాల రేణుక-ఈశ్వర్, పాలకుర్తి రాజు గ్రామస్తులు.. మారోజు శ్రీను, కొండా నాగరత్నం, పాలకుర్తి రజిని, మారోజు నాగేశ్వరరావు, కదారి మదీనా, కొత్త లక్ష్మి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**
కేంద్ర ప్రభుత్వం గత ఉద్యమ ఫలితంగా ప్రధాని నరేంద్ర మోడీ వాగ్దానం చేసినట్లుగా స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు జరపాలని కనీస మద్దతు ధర చట్టం ఈ పార్లమెంటు సమావేశాల్లో తేవాలని ఇంకా అనేక డిమాండ్ల పరిష్కారానికై ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా ఆ ఉద్యమంపై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తూ ఉక్కు పాదం అవ్వడాన్ని నిరసిస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షత వహించిన ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వై ప్రకాష్ తేజ నాయక్ లు మాట్లాడుతూ ఢిల్లీలో రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగించడం మోడీ ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరికి నిదర్శనమని గతంలో మోడీ ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయమన్నందుకు దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇలాంటి గతి పట్టించడం దుర్మార్గమని వారు విమర్శించారు .స్వామినాథన్ వంటి వ్యవసాయ శాస్త్రవేత్తకు భారతరత్న ఇచ్చి ఆ శాస్త్రవేత్త చేసిన



సిఫారసులను అమలు చేయకపోవడం ఆ మహనీయునికి విలువనివ్వకపోవడమేనని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఢిల్లీలో ప్రారంభమైన ఉద్యమం గల్లీ దాకా వ్యాపిస్తుందని, అది వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మోదీ ఓటమికి దారి తీయవచ్చు అని హెచ్చరించారు. ఢిల్లీ రైతు పోరాటం స్ఫూర్తితో రైతు వ్యవసాయ కార్మిక కార్మిక సమస్యలపై ప్రజలు ఉద్యమించే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తలారి దేవప్రకాష్, ఏఐటీయూసీ నాయకులు రామస్వామి, చింతల హనుమంతరావు, ఆరెల్లి శ్రీరాములు, ఆరెల్లి రమేష్ బాబు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన డివైఎఫ్ఐ

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**
కేంద్ర బిజెపి ప్రభుత్వం మతతత్వ కార్పొరేట్ విధానాలు వ్యతిరేకిస్తూ శు క్రవారం జరిగే సార్వత్రిక బంద్ కు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఈ బంద్ లో నిరుద్యోగ యువత అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని భీమవరం గ్రామంలో డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం అధ్యక్షుడు దివ్వెల వీరాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ తీసుకొస్తున్న , యువజన, విద్యార్థి, కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక వ్యతిరేక చట్టాలను, విద్యుత్ బిల్లును విరమించుకోవాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఫిబ్రవరి 16న చేపట్టిన కార్మిక సమ్మె, భారత్ గ్రామీణ బంద్ కు, రాష్ట్రంలో ఉన్నటువంటి యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు మద్దతు తెలియజేస్తు న్నాయి, ప్రధానంగా ఈరోజు బిజెపి ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది. జాతీయ నూతన విద్యా విధానం పేరుతో పాఠ్యపుస్తకాల్లో అశాస్త్రీయ విద్యను చొప్పించి ప్రయత్నం చేస్తుంది. విద్యార్థులను మూఢనమ్మకాల వైపు



మళ్లించే ప్రయత్నం లో ఉంది. దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఈ ఉద్యోగాల ఊసేలేదు. దాంతోపాటు దేశం లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఎయిర్లైన్స్ , సింగరేణి ఇతర మిగతా సంస్థలను కూడా కార్పొరేట్లకు కట్టబెట్టే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉంది. రైతాంగాన్ని కాపాడుకునే దిశగా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, ప్రజా, విద్య వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడింది. కాబట్టి ఈ నెల 16 భారత్ బంద్ భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ లకు పిలుపునివ్వడం జరిగింది. కావున ఉన్నటువంటి యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని భారత్ బంద్‌ని విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రామిశెట్టి సురేష్, సామినేని మహేష్, షేక్ నాగుల్ మీరా రాజేంద్ర,కుమార్, గోపి, వంశీ, లక్ష్మణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే కార్మికుల సమ్మెను జిల్లా బంద్ జయప్రదం చేయండి

**చింతకాని,ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ శుక్రవారం జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ,సిపిఐ(ఎం) సిపిఐ మండల కార్యదర్శులు మడిపల్లి గోపాలరావు పావులూరి మల్లికార్జున్ రావు లు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం చింతకాని సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయం లో వామపక్ష పార్టీలఅధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారిరువురు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కు ప్రజలంతా సహకరించాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కుల రక్షణలో ఘోరంగా విఫలమైందని అన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కనీస ప్రయోజన కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదని 44 రకాల శ్రామిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి వేసిందని, ఫలితంగా కార్మిక వర్గ ప్రయోజనాలకు బదులుగా యాజమాన్యాల కు ప్రయోజన కారిగా మారిందని ఆయన అన్నారు.2014వ సంవత్సరంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,ప్రతి భారతీయుని అకౌంట్లో 15 లక్షల రూపాయలను జమ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదనీ, కార్మిక వర్గ ప్రయోజనాలు కనీసం కూడా పట్టించుకోలేదని ఆయనన్నారు.



దేశంలో 40 కోట్ల మందికి పైగా అసంఘటిత రంగ కార్మికులు కనీస హక్కులు,సౌకర్యాలు లేక యాజమాన్యాల దోపిడీకి ప్రైవేటు/ప్రభుత్వా ల శ్రమదోపిడికి గురవుతు న్నారని ఆయన అన్నారు.దేశంలో సుమారు 75 కోట్ల మంది ప్రజలు రోజుకు మూడు పూటల తిండి కూడా తినలేని దీనస్థితిలో ఉన్నారని, ఒకపక్క దేశానికి వెన్నెముక అయిన రైతులూ,పారిశ్రామిక ఉత్పత్తుల రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులూ, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని, మరొకపక్క అదానీ,అంబానీ లాంటి ధనికులు మాత్రం కుబేరులుగా మారుతూ.ప్రపంచ ధనికుల స్థానానికి పోటీ పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.శుక్రవారం విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వకార్యాల యాలు,బంద్ కు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) నాయకులు వత్సవాయి జానకిరాములు,తోటకూరి వెంకటనర్సయ్య,ఆలస్యం రవి,రాచ బంటిరాము,కాటబత్తిని వీరబాబు,దేశబోయిన ఉపేందర్,గడ్డం రమణ,మాదిన్నిరవి గడ్డం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### మండల ప్రజా పరిషత్‌లో గిరిజన మహిళలతో కలిసి గిరిజన నృత్యం చేసిన తహసిల్దార్, ఎంపీపీ, ఎంపిఓ



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజు 285 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమంలో భాగంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించి సేవలాల్ మహారాజ్ కీ నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఉద్దేశించి ఎంపీపీ బోడ మాంగిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు సేవలాల్ మహారాజని గిరిజన ప్రజలను మహా ఉన్నత స్థాయిని తీసుకెళ్లడంలో అతని యొక్క కృషిని కొని ఆడారు గతంలో మహమ్మదీయులు, ఢిల్లీ సుల్తాన్ల, బ్రిటిష్ కాలంలో గిరిజనులను ఏక తాటిగా తెచ్చి మహమ్మదీయుల దండయాత్రను తిప్పికొట్టారనీ, సంచార జాతులుగా నివసిస్తున్న గిరిజనులకు వారిలో వృత్తిలను పెంపొందించి ఆర్థిక అభివృద్ధి కోసం సేవలాల్ శ్రమించారనీ, గిరిజన ప్రజల అలవాట్లు, నివాస సంబంధించిన సామాగ్రి సంబంధించిన ఆచారాలు పెంపొందిం చడంలో గిరిజనులలో చైతన్యాన్ని పెంపొందించడంలో సేవలాల్ మహారాజ్ కృషి చేశారనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సేవలాల్ మహారాజ్ యొక్క కృషిని కొనియాడుతూ జయంతినీ సెలవుదినంగా ప్రకటించిందని, గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సేవలాల్ మహారాజ్ యొక్క జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ యొక్క ఆశయాల కోసం నిరంతరంగా పోరాడుతున్నామని గత ప్రభుత్వంలో సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, సెలవుదినంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసినా మా సమస్యలు పరిష్కారం చేయలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా ఎంపీవో రాజేశ్వరి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజన ప్రజల సంస్కృతి, సంప్రదాయను, ధర్మాలను ప్రపంచానికి మార్గదర్శికంగా మార్చారనీ, గిరిజన ప్రజలందరూ సేవలాల్ మహారాజ్ నీ ఆదర్శంగా తీసుకుని వారు పాటించిన ధర్మాలను పాటించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసాహయం నరేష్ రెడ్డి మాట్లాడుతు మండల పరిధిలోని గిరిజన ప్రజలకు ఎలాంటి సమస్యలున్న నేను పరిష్కారం కోసం శ్రమిస్తున్నానని గిరిజనుల యొక్క ఆరాధ్య దైవం శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శు భపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ నజీరు, ఏపీఓ నరసింహారావు, డిటీ నర్సింహారావు, ప్రజాప్రతినిధులు తిరుపతి నాయక్, శ్రీను నాయక్, రాజ్ కుమార్, కొమ్ము శీను, చీమ్లా నాయక్, రాందాస్ నాయక్, పాప నాయక్, వసంత్ కుమార్, వీరన్న నాయక్, నాగ్య సాబ్, భిక్య నాయక్, పాండు నాయక్, భుజ్య నాయక్, పంతులు నాయక్, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన

# సీనియర్ నాయకులు ఎండి ముస్తఫా

**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**



ఈరోజు హైదరాబాదులో శ్రీమతి రేణుక చౌదరి రాజ్యసభరాలుగా తన అభ్యర్థిత్వాన్ని అసెంబ్లీ ఆవరణలో దాఖలు చేస్తున్న సందర్భంగా ద రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎండి ముస్తఫా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుకా చౌదరిని రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఏ జిల్లాకు దక్కని అదృష్టం మా ఖమ్మం జిల్లాకు దక్కిం దని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమర్కకి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. అదే విధంగా ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ముస్తఫా అన్నారు. అనంతరము రేణుక చౌదరి నివాసంలో నామినేషన్ వేసిన తర్వాత వారి నివాసంలో 57వ డివిజన్ కార్పొరేటర్ ఎం.డి రఫీదా బేగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కార్యకర్తలు రేణుకా చౌదరికి శాలువా కప్పి పూల బొకేతో సత్కరించి మేళ తాళాలతో కోలాహాలంగా ఇంటిదగ్గర స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నలగడ్డ స్రవంత్, సోయబ్, సత్య గౌడ్ పూజల శ్రీనివాసరావు కొంపల్లి మహేష్, ఎస్కే యూసుఫ్, ముస్క్రం, జస్వంత్, దేవుళ్ళ ప్రసాద్, దేవ్ సింగ్, సమీర్ ఫాష్, నాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు ధర్మభిక్షం

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం




**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :**
తుది శ్వాస వరకు పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడిన అలుపెరుగని పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్న ధర్మభిక్షం సిపిఐ నాయకునిగా, ఎంఎల్ఏ గా, ఎంపిగా విశేష సేవలను అందించారని కొనియాడారు. ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా గురువారం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పుడే విద్యార్థుల్లో సామాజిక చైతన్యం కోసం కృషి చేశారని ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించారన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ధర్మభిక్షం ప్రజలను సాయుధ పోరాటానికి కార్యోన్ముఖులను చేశారన్నారు. రహస్య జీవితం గడుపుతూ సాయుధుడై పోరాడుతూ వందలాది గ్రామాల విముక్తికి కృషి చేశాడని హేమంతరావు తెలిపారు. జైల్లో సైతం హక్కుల కోసం పోరాడిన ధర్మభిక్షం అనంతరం సూర్యాపేట నుండి ఎంఎల్ఏగా, నల్గొండ నుంచి ఎంపిగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. గీత పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి గీత కార్మికులకు అనేక హక్కులు సాధించిపెట్టిన ధర్మభిక్షం తెలంగాణ గర్వించదగ్గ యోధుడని హేమంతరావు తెలిపారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం ధర్మభిక్షం పేరు సజీవంగానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, టి. రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఇటీకాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.